నేటి దినపత్రిక
సూర్య
మంగళవారం
20 ఫిబ్రవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

# బీసీలలో రెండు కులాలకే... ప్రాధాన్యత ఇస్తున్న పార్టీలు..!!

- యాదవ,కాపులోని బీసీ వర్గాలకే అవకాశం ఇస్తున్న అధినేతలు
- ఒక్క కులానికే సుమారు 25 సీట్లు కేటాయింపు పార్టీలు
- విభజిత ఆంధ్రలో రెండు లేదా మూడు కులాలకే అవకాశాలు
- బీసీలలో 106 కులాలు ఉంటే వారికే ప్రాధాన్యత దేనికి
- జనాభా ప్రాతిపథికనా..? డబ్బు ఉంటుందన్న భావనా..?
- బీసీలలో చీలిక తేవాలన్న వ్యూహంతో వ్యవహరిస్తున్నారా..?
- ఇతర బీసీ సామాజిక వర్గాలలో పెల్లుబుకుతోన్న అసంతృప్తి
- ఆయా బీసిలలో వస్తున్న రాజకీయ చైతన్యమా

**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా**

కాలం మారుతోంది. అందుకునుగుణంగా సమాజంలో కూడా మార్పు వస్తుంది. శాస్త్ర,సాంకేతికంగా అభివృద్ధి చెందుతోన్న నేపథ్యంలో యువత ఆలోచనలో కూడా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. కుల రాజకీయాలు అధిక మవుతోన్న నేటి రాజకీయ వ్యవస్థలో కులాల ప్రాతిపధికన ఎంపి, అసెంబ్లీ సీట్లను కేటాయిస్తున్నారు. ఈనేపథ్యంలో సమాజ అభివృద్ధితో పాటు తాము కూడా అన్నీ రంగాలలో అభివృద్ధి చెందాలన్న భావన ప్రతిఒక్కరిలో పురుడు పోసుకుంది. ఈక్రమంలో విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కులాల గణనను బట్టి ప్రధాన పార్టీలు వ్యవహరిస్తున్నాయి. ఈ తరుణంలో బీసీ ప్రాధాన్యత ఎక్కువగా ఉందని పార్టీలు గ్రహించాయి. అదే విధంగా యువతలో వస్తోన్న రాజకీయ చైతన్యాన్ని పసిగట్టిన రాజకీయ పార్టీలు సైతం బీసీలకు అధిక సీట్లు ఇవ్వని పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో జనాభా తోపాటుగా , ఆర్థిక పరిపుష్టి ఎక్కువగా ఉన్న బీసీ సామాజిక వర్గఆలనే పరిగణలోకి తీసుకుని సీట్లు కేటాయిస్తున్నాయి. బీసీ కులాలను పరిగణలోకి తీసుకుంటే సుమారు 106 కులాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇందులో అటోఇటుగా ఎక్కువగా ఉన్న బీసీ కులాలను పరిగణలోకి తీసుకుని వైసిపి ప్రభుత్వం 56 కులాల కార్పోరేషన్లను ఏర్పాటు చేసింది. ఇది బీసీలకు మంచి పరిణామమే. అయితే ఇందులో కూడా ప్రధాన పార్టీలో తమ వ్యూహాలకు పదును పెట్టినట్లుగా బీసీ సంఘాలలోని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేవలం రెండు లేదా మూడు కులాలకే రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ సీట్లు కేటాయించడాన్ని కొందరు జీర్ణించుకోలేక పోతున్నారు.

**తూర్పు ఆంధ్ర... దక్షిణ ఆంధ్రలో ప్రభావం**

ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి,విజయనగరం,విశాఖ పట్టణం,శ్రీకాకుళం తదితర జిల్లాలో కాపు సామాజిక వర్గంలోని రెండు,మూడు శాఖలోలలో కాపులను బీసీలుగా ఉన్నారు. వీరికే ఎక్కవ అవకాశాలు ఉన్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుఉన్నాయి. అదే విధంగా మిగతా 3వ పేజీలో



# అసెంబ్లీ సెగ్మెంట్లలో నేతల బుజ్జగింపుల పర్వం

- ఎమ్మెల్యేల దిశ మారుస్తున్న అధిష్టానం
- అసంతృప్త నేతలకు బుజ్జగింపులు,పదవుల హామీలు
- సీనియర్లు,నేతల మధ్య నెలకొన్న అగాదం తొలగింపు యత్నం
- ఒక్కొక్క గ్రామంలోని నేతలను పిలిచి మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు
- ఎన్నికల నోటిఫికేషన్‌లోగా బలమైన సెగ్మెంట్లుగా రూపాంతరం
- ట్రబుల్ షూటర్ల ఏర్పాటుకు రంగం సిద్దం



**నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గరపడుతోన్న నేపధ్యంలో అధికార వైసిపి దూకుడు పెంచింది. ఒక వైపు టిడిపి,మరో వైపు జనసేన ఎన్నికల యుద్ధరంగంలోకి దూసుకొస్తున్న తరుణంలో వాటి కంటే ఒక అడుగు ముందుగా ఉండాలన్న భావనతో అధికార పార్టీ వ్యూహాత్మక అడుగులు వేస్తుంది. ఇందులో భగాంగా పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను లేకుండా చేసేందుకు వైసిపి అధిష్టానం కాయకల్ప చికిత్స చేసినప్పటికీ ఇంకా గ్రామాల్లో అసంతృప్తులు ఉన్నఆయి. వీటిని తొలగించుకునేందుకు ఎమ్మెల్యేలు రంగంలోకి దిగారు. గడిచిన నాలుగేళ్ళుగా పాలన, అభివృద్ధి పైనే దృష్టి సారించిన వైసిపి ఎన్నికల 50 రోజులు ఉన్న నేపధ్యంలో పార్టీ,నియోజక వర్గాలలోని అంతర్గత విభేదాలపై దృష్టి సారించారు. ఈమేరకు సమస్యాత్మక, అత్యంత సమశ్యాత్మక నియోజకవర్గాలలో అక్కడి ఎమ్మెల్యేలు రంగంలోకి దిగారు. ముఖ్యంగా రాజధాని జిల్లా పరిధిలో ఉన్న పల్నాడుపై దృష్టి పెట్టింది. పల్నాడు జిల్లాలో ఉన్న 7 అసెంబ్లీ నియోజవర్గాలలో నెలకొన్న పరిస్థితులు, నేతల మధ్య ఉన్న అభిప్రాయ బేదాలు, అవి ఎందుకు వచ్చాయి, ఎవరి వల్ల వచ్చాయి, తప్పు ఎవరిది అనే కోణంలో ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. ఈ పరిణామాల మిగతా 3వ పేజీలో

# కళలు విరాజిల్లే ప్రాంతం సుభిక్షముగా ఉంటుంది

## సీనియర్ నేపథ్య గాయకుడు కళాంజలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

కళలు విరాజిల్లే ప్రాంతం సుభిక్షముగా ఉంటుందని, బాధలు నుండి విముక్తి, మానసిక ప్రశాంతత కలుగుతుందని సీనియర్ నేపథ్య గాయకుడు ఎస్. కళాంజలి (రాజంపేట) అన్నారు. సత్తెనపల్లి చైతన్య కళా స్రవంతి సాంస్కృతిక సంస్థ తన 54వ వార్షికోత్సవాన్ని, జాతీయ స్థాయి తెలుగు సినిమా పాటల పోటీలను ఆదివారం రాత్రి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం ఆవరణంలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు కమతం శ్రీనివాసరావు సంస్థ పూర్వ వైభవాలను గుర్తుచేశారు. పిల్లుట్ల రామారావు స్థాపించిన చైతన్య కళా స్రవంతి ఏటేటా ప్రవర్ధమానం చెందుతూ కళాకారులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ప్రతి ఏడాది జాతీయస్థాయి పాటల పోటీలు ఏర్పాటు చేస్తోందన్నారు. కార్యదర్శి జి. అమర్నాథ్ మాట్లాడుతూ... ఈ ఏడాది కూడా అధికంగా పాటల పోటీలకు కళాకారులు హాజరైయ్యారన్నారు. సంస్థలోని ప్రతి సభ్యుడు దాతలుగా మారి విరాళాలతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలకు సీనియర్ నేపథ్య గాయకుడు ఎస్. కళాంజలి (రాజంపేట), విశ్వేశ్వర రావు (పిడుగురాళ్ల), సరళ ( కొత్తగూడెం)లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. సుదూర ప్రాంతాలనుండి కళాకారులు వచ్చినందుకు ధన్యవాదములు తెలిపారు. మ్యూజికల్ ట్రాక్ లో పాటలు పాడిన విజేతలకు ప్రథమ బహుమతిని ఎన్ మాధవి (విజయవాడ) రూ.5000, ద్వితీయ బహుమతిని జూపూడికోటేశ్వరరావు (పెదనందిపాడు),రూ.3000, తృతీయ బహుమతిని రాజ్ కుమార్ (చిలకలూరిపేట), రూ.2000 లను గెలుచుకున్నారు. రూ.500 వంతున 5 గురికి నగదుతో పాటు స్మరణిక, నాన్ ట్రాక్ గాయకులకు స్మరణిక ప్రసంశాపత్రాలు అందిస్తూ చిరు సత్కారం చేశారు. కార్యక్రమంలో భాగంగా కెవివి కోటేశ్వరరావు, వాళ్ళపాటి సుశీల, మంచికంటి వెంకటేశ్వరరావు, సరోజ లకు విశిష్ట సేవా పురస్కార అవార్డులు అందజేశారు. అంతేకాకుండా ఇద్దరు సీనియర్ పాత్రికేయులు కంబాల శ్రీనివాసరావు, పొత్తూరి శ్రీనివాసరావు లను ప్రత్యేక బహుమతులు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ గజ్జల నాగభూషణరెడ్డి, కంబాల వెంకటేశ్వరరావు, పోతుగంటి రామకోటేశ్వరరావులు హాజరుకాగా, బహుమతి ప్రధానోత్సవ సభకు ముట్లూరి వెంకయ్య సభాధ్యక్షుడుగా వ్యవహరించారు. భవిరిశెట్టి శివ సుబ్బారావు, ఆత్మకూరి వెంకట హరే రామ చెంచయ్య, లక్ష్మయ్య, రాంబాబు, ఫిరోజ్, కల్లూరి నాగ బ్రహ్మచారి, బెజగం రవికుమార్, మాదాసు నాగేశ్వరరావు, సిద్ధార్థ శ్రీనివాసరావు, అనుముల మహేశ్వరరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎంఏఎం సుభాని ఈ కార్యక్రమానికి వందన సమర్పణ చేశారు.

## యావత్ సమాజానికి ఆదర్శనీయుడు అంబేద్కర్

- సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మబాబు



నూజెండ్ల, మేజర్‌న్యూస్

బడుగు, బలహీన వర్గాలకే కాకుండా యావత్ సమాజానికి అంబేద్కర్ ఆదర్శనీయుడని సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మబాబు అన్నారు. మండలంలోని ములకలూరు గ్రామంలో సర్పంచ్ కంచర్ల కోటేశ్వరమ్మబాబు రూ.1.5 లక్షల స్వంత నిధులతో డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధ కోసం, విద్యా, ఉద్యోగం, రాజకీయాల్లో పేదలకు ప్రాతినిధ్యం కోసం ఆయన చేసిన సేవలు రాజ్యాంగం ద్వారా పేదలకు కల్పించిన హక్కుల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు వంగవల్లు వెంకట్రావు,బొద్దుపల్లి చిన్న కోటేశ్వరరావు, కంచర్ల భాస్కరరావు, కంచర్ల అంజయ్య, సోమేపల్లి కొండలు, కమిటీ సభ్యులు మందా లింగారావు, హక్కులు,ఏసు,దావీదు,ఏగి రాములు,కోటేశ్వరరావు, రామారావు,వారణాసి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలలో తనిఖీ






నూజెండ్ల, మేజర్‌న్యూస్

మండలంలోని 15 రైతు భరోసా కేంద్రాలలో ఐదుగురు బ్యాంకింగ్ కరస్పాండెంట్లు విధులు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుగుణా బేగం షేక్ తెలిపారు. సోమవారం ఈనాడు దినపత్రికలో "అంతా ఆర్భాటమే" కథనానికి ఆమె స్పందించారు. ముప్పారాజువారి పాలెం, ఐనవోలు , చింతలచెరువు, ముక్కెళ్లపాడు మరియు మూర్తిజాపురం ఆర్బీకే లలో బ్యాంకింగ్ కరస్పాండెంట్లు అందుబాటులో ఉండి గ్రామాల రైతులకు బ్యాంక్ సేవలను అందిస్తున్నారని తెలిపారు. అందుబాటులో లేని 11 ఆర్బీకే ల నందు బ్యాంకింగ్ కరస్పాండెంట్లు గా పనిచేయుటకు అర్హులైన అభ్యర్థులు నుండి దరఖాస్తులును ఇండియా పోస్టల్ పేమెంట్ బ్యాంక్ (IPPB) వారు స్వీకరించి లీడ్ బ్యాంక్ మేనేజర్, పల్నాడు జిల్లా వారి పర్యవేక్షణలో ఖాళీలు భర్తీ చేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ 394 వ జయంతి.



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి పట్టణంలో ని నాగార్జున నగర్ లో ఉన్న ఛత్రపతి శివాజీ 394వ జయంతి సందర్భంగా బీసీ సంఘాల నాయకులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ... భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన పేరు ఛత్రపతి శివాజీ అని అన్నారు. ఈ పేరు వింటే హిందూ మతం పులకించిపోతుందని పేర్కొన్నారు. మొఘలుల దాడుల నుంచి హిందూమతాన్ని రక్షించిన ఘనత మరాఠా యోధుడు శివాజీ కి దక్కుతుందన్నారు. శివాజీ గురించి చరిత్ర కు తెలియని ఎన్నో నిజాలు దాగి ఉన్నాయన్నారు. తల్లి సంరక్షణలో బైరంఖాన్ శిక్షణలో రాటుదేలిన శివాజీ తన యుద్ధ తంత్రాలతో బీజపుర, గోల్కొండ సుల్తానులు, మొఘలులకు ముచ్చెమటలు పట్టించిన పోరాట యోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు గోవిందు, గుంజి విజయ్, కుమ్మరి దస్తగిరి, మంగళపూరి నాగేశ్వర రావు, కంటు బ్రహ్మం, చావల వెంకటేశ్వర్లు, ప్రత్తిపాటి హరే కృష్ణ, పులహరి బానోజీ, షేక్ చిన్న షరీఫ్ ,దుద్దిల్ల జగన్నాధం, ఏలూరి శివాచారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక ఏపి భూహక్కుల చట్టం తక్షణమే రద్దు చేయాలి: న్యాయవాదుల డిమాండ్



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

ప్రజా వ్యతిరేక ఏపి భూహక్కుల చట్టంను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సత్తెనపల్లి తాలూకా కోర్టు ప్రాంగణం వద్ద న్యాయవాదులు ప్రారంభించిన రిలే నిరాహారదీక్షలు సోమవారం నాటికి 11వ రోజుకు చేరుకొన్నాయి. దీక్షలో పాల్గొన్న వారికి బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు మారూరి లింగారెడ్డి, సీనియర్ న్యాయవాది చిట్టా విజయభాస్కరరెడ్డి తదితరులు పూల మాలలు వేసి రిలే నిరాహారదీక్షను ప్రారంభించారు. ఈ రిలే నిరాహారదీక్ష శిబిరం లో యువ న్యాయవాది తవ్వా హరినాథ్, న్యాయవాద గుమస్తాల సంఘం అధ్యక్షుడు మర్రి నరసింహారావు, పేట వెంకట్రావు, పాలేటి నాగేంద్ర, అంగులూరి సామ్యూల్, గంగారావు, శ్రీకాంత్, పాల్గొన్నారు. రిలే నిరాహారదీక్షా శిబిరాన్ని సీనియర్ న్యాయవాదులు నరిశేటి వేణుగోపాల్, కళ్ళం వీరభాస్కర్ రెడ్డి, చలువాది చిన సత్యనారాయణ, పోతల రవి, వడియాలు పాపారావు, పులిబండ్ల వెంకట శివ సందర్శించి సంఘీభావం తెలిపారు.

## విద్యార్థులకు దుస్తులు, పండ్లు పంపిణీ




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మల్లవరపు కిషోర్ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు పూదోట సుస్మిత జన్మదిన సందర్భంగా, సత్తెనపల్లి పట్టణంలోని పరివర్తన స్కూలు విద్యార్థులకు దుస్తులు, పండ్లు, భోజనాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని, విద్యార్థులకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ సిరిగిరి వెంకట్రావు, తురకపాలెం సర్పంచ్ చంద్రశేఖర్, పూదోట అనంతయ్య, కోమల రాణి, సైదా అన్వర్, రఫీ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్ భాషా జానీ బాబు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు బత్తుల వెంకటస్వామి, పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి కంబాల వెంకటేశ్వర్లు, దరువూరి నాగేశ్వరరావు,పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నోముల ప్రకాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలి: గురజాల మండల ప్రెస్ క్లబ్






గురజాల, మేజర్‌న్యూస్

అనంతపురం జిల్లా రాప్తాడు లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి కెమెరామెన్ పై జరిగిన గురజాల ప్రెస్ క్లబ్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాతపాటేశ్వరి ఆలయం నుండి బ్రహ్మనాయుడు కూడలి, అంబేద్కర్ బొమ్మ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ఆర్డిఓ కార్యాలయంలో డిటి వెంకటేశ్వర్లు , ఎమ్మార్వో అశోక్ కుమార్ రెడ్డి కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్ ఈనాడు అలరాజు, ఆంధ్రజ్యోతి నాగుల్ మీరా, మండల అధ్యక్షుడు షైక్ సైదా మాట్లాడుతూ రాప్తాడు లో ముఖ్యమంత్రి సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి కెమెరామెన్ పై దాడి చేయటం విలేకరులపై స్వేచ్ఛని దెబ్బతీసినట్లుగానే, స్వయం గా అధికార పార్టీ నేతలు సభలోని ఇలా దాడులు చేరడం ఎన్నడు మనం చూడలేదు, రాష్ట్రంలో రోజురోజుకీ జర్నలిస్టుపై ఎక్కువ అవుతున్నాయి. ప్రభుత్వం వెంటనే నిర్దోషిని కఠినంగా శిక్షించక పోతే, నిన్న అమరావతిలో ఈనాడు విలేఖరి పై దాడి ఈరోజు ఈ దాడి రేపు మరొకటి జరిగే అవకాశం ఉందని ఇప్పటికైనా నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని, లేదంటే విలేకరులు కూడా ధర్నాలు రాస్తారోకోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడు తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గురజాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు షేక్ సైదా, సీనియర్ పాత్రికేయులు సుబ్రహ్మణ్యం, ఏచూరి మణిదీప్, పోటు ఏసుబాబు, కడియం వేదమని, జూలూరి భాస్కర్, బండి రవి, సుభాని తదితరులు పాల్గొన్నారు.

### సత్తెనపల్లిలో నిరసన ర్యాలీ

సత్తెనపల్లి పట్టణంలో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా విలేకరులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. సత్తెనపల్లి జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి, అనంతరం తహశీల్దార్, డిఎస్పి లకు వినతి పత్రం అందజేశారు. విలేకరుల పై దాడి చేసిన వారిని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

### బీసీలలో రెండు కులాలకే..

# ప్రాధాన్యత ఇస్తున్న పార్టీలు..!!

(మొదటి పేజీ తరువాయి)

దక్షిణ కొస్తా, రాయలసీమ జిల్లాలను పరిగణలోకి తీసుకుంటే ఆయా ప్రాంతాలలో అధికంగా ఉన్న యాదవ సామాజిక వర్గంను రెండు ప్రధాన పార్టీలు పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.అధిక జనాభాతో పాటుగా బీసీ వర్గాలలో డబ్బు అధికంగా ఉన్న సామాజిక వర్గం యాదవ సామాజిక వర్గం.ఇది అందరికీ తెలిసిన విషయమే. ఈ సామాజిక వర్గంలో ఏ పార్టీ సీటు ఇచ్చినా పార్టీలకు అతీతంగా వారిని గెలుపించుకునే నియమం ఆ సమాజిక వర్గంలో ఉన్నట్లు పుకారు ఉంది.ఈ కట్టు బాటు బహిరంగ పర్చకపోయినా..నర్మగర్భంగా వారిలో ఉన్నట్లు పుకారు ఉంది. ఇప్పటికే ఈ సామాజిక వర్గంకు చెందిన ఎంపి, ఎమ్మెల్యే సీట్లును ప్రధాన పార్టీలు ఇచ్చినట్లు కన్పిస్తోంది. ఇప్పటి వరకు టిడిపి వెల్లడించలేదు. వైసిపి వెల్లడించిన సీట్లలో యాదవ సామాజిక వర్గంకు చెందిన సీట్లు సుమారు 10 ఉండవచ్చని తెలుస్తోంది. నర్సరావుపేట ఎంపి సీటును కూడా యాదవ సామాజిక వర్గంకు చెందిన అనిల్ కుమార్ యాదవ్‌కు ఇచ్చింది.ఎంపి పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ సీట్లను పరిగణలోకి తీసుకుంటే పెదకూరపాడు, వినుకొండ నియోజకవర్గంలకు కమ్మ సామాజిక వర్గంకు ఇవ్వగా, సత్తెనపల్లి, చిలకలూరిపేటకు కాపు సామాజిక వర్గంకు ఇవ్వగా, గురజాల, మాచర్ల, నర్సరావుపేట నియోజకవర్గాలకు రెడ్డి సామాజిక వర్గాలకు సీటు ఇచ్చుఇన వైసిపి ఎంపి సీటుకు మాత్రం బీసీ సామాజిక వర్గంను వ్యూహాత్మకంగా దించింది. అదే విధంగా టిడిపి కూడా ఈ అంశాలనే పరిగనలోకి తీసుకుంటుందా అన్న భావన వ్యక్తమవుతోంది.

**బీసీ ఓటు బ్యాంకు లేనిదే విజయం శూన్యం :**

వైసిపి, టిడిపి, బీజేపి,జనసేన పార్టీలు రానున్న సార్వత్రిక ఎన్నిల్లో విజయమే లక్ష్యంగా బీసి జపం చేస్తున్నాయి. బీసీలు టిడిపికి పేటెంట్ హక్కు అని ఆ పార్టీ నేతలు చెపుతుండగా, ఇన్ని రోజులు వారిని ఓటు బ్యాంకుగానే టిడిపి చూసిందని బిసీలంటే బ్యాక్ బోన్‌గా మార్చిన ఘనత మాదే నంటూ వారి సంక్షేమం కోసం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి జీవన ప్రమాణాలు పెంచామని, రాజకీయంగా వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించామని వైసిపి చెపుతోంది. కాగా, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం కోసం పరితపిస్తున్న టిడిపి మిని మ్యానిఫోస్టోలోసైతం బిసీల ప్రస్తావన తీసుకువచ్చింది.టిడిపి అధికారం లోకి వస్తే బిసీలకు రక్షణ చట్టం తీసుకొస్తామని కొత్త పల్లవి అందుకుంది. అయితే రక్షణ చట్టం అంటే ఎస్సీ,ఎస్‌టీ చట్టం తరహాలో బీసీ చట్టమా..? లేక మరేదైనానా అని బీసీ సంఘాలు యోచిస్తున్నాయి. ఇదిలావుండగా, వైసిపి బీసీల కోసం ఏర్పాటు చేసిన కార్పోరేషన్లు నిదులు లేక కునారిల్లుతున్నాయి. కొన్ని కార్పోరేషన్లకు కార్యాలయాలు కూడా లేవన్న ఆరోపణలు ఉన్నాయి. రాజకీయంగా వారికి అన్నీ విధాల పదవులు వచ్చాయే కాని వాటికి సరైన ప్రాతినిద్యం లభించలేదన్న భావన కూడా బీసీలలో వ్యక్తమవుతోంది.

**పార్టీల పరంగా సామాజిక సంఘాల ఏర్పాటు :**

పార్టీల పరంగా ఇప్పటికే సామాజిక సంఘాల ఏర్పాటు చేసుకున్న ప్రధాన పార్టీలు ఆయా వర్గాలకు సంబంధించి అందరినీ ఏకం చేయాలని భావిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో రాజకీయంగా అవకాశం కల్పిస్తామని చెపుతూ పార్టీలోని బీసిలకు సమాయత్తం చేస్తున్నారు. ఇటు పాలక పార్టీ ,అటు ప్రతిపక్ష పార్టీలకు సంబందించి బీసి ఓట్లను పరిశీలిస్తే ప్రధాన పార్టీలకు సమానంగా ఉన్నారన్న వాదన ఉంది. అయితే రాష్ట్ర రాజకీయాలలో బీసి కులాలు 106 చెప్పినప్పటికీ ఏఏ కులాలు ఎంత శాతం ఉన్నాయన్న విషయంలో వైసిపి బీసీ అధ్యయన కమిటీ ఛైర్మన్,ఎమ్మెల్సీ, శాసనమండలి విప్ జంగా కృష్ణమూర్తి రాష్ట్ర వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేసి ఏ బిసి కులం ఎంత వరకు ఉంది. వారి జీవన స్థితిగతులు ఎలా ఉన్నాయన్న విషయాన్ని రిపోర్టు రూపంలో అందించడం పూర్తి స్థాయి సక్సెస్ సాధించారు.అయితే ఇటీవల వైసిపి అధినేతను తీవ్రంగా వ్యతిరేకించిన జంగా కార్పోరేషన్ల నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఛైర్మన్ పదవులు ఉత్సవ విగ్రహాలేని వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా పార్టీలు సైతం ఆర్ధిక, అంగ బలం ఉన్న బీసీ కులాలనే పరిగణలోకి తీసుకుని వారికి సీట్లు ఇస్తున్నాయన్న భావన ఇతర బీసీలలో ఇప్పుడిప్పుడే పురుడు పోసుకుంటుంది.

## అయోధ్య బయలుదేరిన వీహెచ్‌పీ ముఖ్య కార్యకర్తలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** యావత్ భారత జాతి ఆకాంక్షల మేరకు రామ జన్మ భూమి అయోధ్యలో అద్భుతమైన రామాలయం నిర్మాణం జరిగి ఇటీవల వైభవంగా బాల రాముని ప్రతిష్ట జరిగిన తదుపరి తీర్ధ క్షేత్ర ట్రస్టు మరియు విశ్వహిందూ పరిషత్ వారు ముఖ్య కార్యకర్తలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక రైళ్ల ద్వారా అయోధ్య బాలరాముని దర్శనానికి ఏర్పాటు చేయడం జరిగిందని, తదనుగుణంగా ఈరోజు పల్నాడు జిల్లా నుండి 45 మంది ముఖ్య కార్యకర్తలు అయోధ్య వెళ్లడం జరుగుతున్నదని విశ్వహిందూ పరిషత్ పల్నాడు జిల్లా అధ్యక్షులు భాగవతుల రవికుమార్ తెలియజేశారు. ప్రత్యేక దర్శనానంతరం 21వ తేదీ తిరిగి బయలుదేరతామని ఆయన చెప్పారు.

# వాపును చూసి బలుపు అనుకోవడం మల్లెలకే చెల్లింది

- మీ కార్యక్రమాలకు జనాన్ని ఎలా తరలించారో అందరికీ తెలుసు
- జనసేనపై విమర్శలు చేస్తే సహించేది లేదు..
- జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో - కన్వీనర్ పెంటేల బాలాజీ



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు ప్రతిపక్ష పార్టీల సభలకు వచ్చే ప్రజలపై అనాలోచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్ పెంటేల బాలాజీ హితవు పలికారు. సోమవారం మల్లెల రాజేష్‌నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాప్తాడులో జరిగిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సభ చూసిన తర్వాత జనసేన, టీడీపీ ఓటమీ ముందే ఖరారైందని, ప్రతిపక్షాలకు చెందిన సభలకు ప్రలోభాలకు గురి చేసి తీసుకువస్తున్నారని మాట్లాడం జరిగింది. ఈ విషయంపై బాలాజీ ఒక ప్రకటన చేస్తూ మల్లెల రాజేష్‌నాయుడు మాటలు వింటుంటే గురిగింజ సామేత గుర్తుకు వస్తుందని, తాము బహిరంగ సభలకు జనాన్ని తరలించటానికి పడ్డ బాధలు మరిచి ఎదుటి పార్టీలపై విమర్శలు చేయడం ఆయనకే చెల్లించదన్నారు. వైఎస్సార్ సీపీ సభలకు జనం వస్తే అభిమానంతో వచ్చినట్లా... ప్రతి పక్ష పార్టీలకు ప్రజలు వస్తే అది తరలింపు అవుతుందా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ రాక్షస పాలన నుంచి ఎప్పుడు విముక్తి పొందుదామా..? ఈ ప్రభుత్వాన్ని ఎప్పుడు సాగనంపుదామా అన్న కసితో ఉన్నారని, వారిలో చెలరేగిన అంశాంతి, అందోళనలు, ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ప్రతిపక్ష పార్టీల సభల విజయానికి కారణమౌతున్నాయన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌కు వస్తున్న ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసే రాష్ట్రంలో ఆయన పర్యటనలకు సైతం అనుమతులు నిరాకరిస్తున్నారని వెల్లడించారు. టీడీపీ సభలకు సైతం అనుమతులు నిరాకరిస్తూ, సభ వేదికకు భూమి ఇచ్చిన రైతులను సైతం ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం రాష్ట్ర ప్రజలకు అందరికీ తెలుసన్నారు. వాపును బలుపు అనుకుంటే పొరపాటు అని మల్లెల రాజేష్‌నాయుడుకు హితవు పలికారు. సభ విజయవంతం చేయటానికి మందు, బిర్యాని, డబ్బులు పంపిణీ చేశారని, వివిద విభాగాల్ల పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, అశా, అంగన్‌వాడీ ఇలా ప్రతి ఒక్కరిని సభకు రాకపోతే ఉద్యోగాలు పోతాయని, ప్రజలకు పథకాలు దూరం చేస్తామని బెదిరించి సభకు తరలించారని ఆరోపించారు. చిలకలూరిపేటలో జరిగినటువంటి బస్సు యాత్ర గాని, మొన్న నరసరావుపేట పార్లమెంటు బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ యాదవ్ కు స్వాగతం పలకడానికి చిలకలూరిపేట సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు పడిన అగసాట్లు పార్టీలో ఏ చిన్న లీడర్‌ను అడిగినా చెబుతారన్నారు. ఈ కార్యక్రమాలకు జనాన్ని తరలించడానికి అన్ని గ్రామాలలో పనికి వెళ్లే కూలి వారిని డబ్బులు ఇచ్చి ఆటోల్లో తరలించారని, మున్సిపాలిటీలో పనిచేసే ఔట్సోర్సింగ్ సిబ్బందిని, వాలంటీర్స్ ని, వైన్ షాపుల్లో పనిచేసే సిబ్బందిని, రేషన్ డీలర్స్ ని బతిమిలాడుకొని డబ్బులు ఇచ్చి చిలకలూరిపేటలో ఉన్న ట్రావెల్స్ కార్లు ఇక్కడవే కాకుండా బయట నుంచి విజయవాడ గుంటూరు నుంచి కూడా డబ్బులు ఇచ్చి కార్లు పెట్టరైన వైనం మల్లెల రాజేష్ నాయుడు ది కాదా ప్రశ్నించారు. ఇవన్నీ మర్చిపోయి స్వచ్ఛందంగా జనసేన పార్టీ బహిరంగ సభలకు వచ్చే జనాన్ని చూసి ఓర్వలేక జనసేన పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## సేవా వజ్ర అవార్డు గ్రహీత రంజిత్ కుమార్‌ను అభినందించిన శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ : వాలంటీర్లు.. సేవ సైనికులు మనం ఐదేళ్లు చేసిన మంచి పనులు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి గడపకు వెళ్లి వివరించండి అని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆదేశాల మేరకు కృషి , పట్టుదలతో వాలంటీ రంజిత్ కుమార్ ఎదగటం సంతోషకరమైన విషయం. పిడుగురాళ్ల పట్టణం నందు వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డుకు ఎంపికైనా వాలంటీర్స్ కి ప్రశంస పత్రాన్ని, మెడల్ ని, బాడ్జిని, అందించి సన్మానించిన శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఈ సందర్భంగా కాసు మాట్లాడుతూ.. కరోనా కల్వరి పెట్టినా.. వరదలు వనికించినా.. ఎక్కడా తల్గొగ్గక.. ఆదివారం అయినా, పండగైనా, సెలవైనా తొలికోడి వేయకముందే, చక్కటి చిరునవ్వుతో అవ్వా తాతలను, అక్క చెల్లెమ్మలను, అన్నదమ్ములను ఆప్యాయంగా పలకరించి, టెచెల్లెమ్మలకు, టెన్షన్ గా పెన్షన్లు అందించడంతోపాటు.. జగనన్న ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలబడి లంచాలు, వివక్షకు తావు లేకుండా ప్రభుత్వ సేవలు అందిస్తున్న నిస్వార్ధ సేవా సైనికులైన వాలంటీర్లను అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో నిరంతరం వారు సేవలు కొనసాగించేలా ప్రోత్సహిస్తూ అందిస్తున్న చిరు సత్కారం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్సీపీ నాయకులు, పట్టణ వైఎస్ఆర్సీపి నాయకులు, ప్రజాప్రతినిధులు, పిడుగురాళ్ల పట్టణ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది వారు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## 130 మద్యం బాటిళ్ల స్వాధీనం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు చుట్టుగుంట సెంటర్‌లోని ఓవ్యక్తి నుండి అక్రమంగా విక్రయిస్తున్న 130 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు నగరం పాలెం ఎస్ఐ బి.రవీంద్రనాయక్ తెలిపారు. సోమవారం జరగిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే ఈ రోజు తెల్లవారుజామున సమయంలో నగరంపాలెం పి.యస్ యస్.ఐ గారైన బి. రవీంద్ర నాయక్ గారు వారి సిబ్బందితో కలిసి స్టేషన్ పరిధిలో పెట్రోలింగు నిర్వహిస్తూ చుట్టుగుంట వద్దకు చేరేసరికి అక్కడ ఒక వ్యక్తి రెండు నల్లటి బ్యాగులను బండి పై పెట్టుకుని పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా ఎస్ఐ వారి సిబ్బందితో కలిసి ఆ వ్యక్తిని పట్టుకుని అతని పేరు వివరాలు అడుగగా అతని పేరు లక్కిరెడ్డి శివ రామకృష్ణారెడ్డి, తండ్రి శ్రీనివాసరెడ్డి, చల్లవారిపాలెం గ్రామం, నల్లపాడు, అని చెప్పినాడు. అంతట యస్.ఐ గారు సదరు వ్యక్తిని విచారించగా ఆ వ్యక్తి గుంటూరు పట్టణంలోని కంకరగుంట నందు ఉన్న గవర్నమెంటు వైన్స్ షాపు నందు సూపర్ వైజర్ గా పని చేస్తున్నట్లు, తనకు వచ్చే జీతం ఇంట్లో ఆర్థిక పరిస్తితులకు సరిపోక ఎలాగైనా అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించాలి అనుకుని గత కొన్ని రోజుల నుండి తాను పని చేసే షాపులో మద్యం బాటిల్లను సేకరించి బ్యాగుల్లో పెట్టుకుని రాత్రి ఇంటికి వెళ్ళే సమయంలో వాటిని తీసుకుని ఇంట్లో పెట్టుకుని, అర్ధరాత్రుల్లు వాటిని అమ్ముతూ ఉంటాడని చెప్పినాడు. ఈ రోజు దానిలో భాగంగా అతని వద్ద ఉన్న వాటిని అమ్ముటకు తీసుకుని వెళ్తూ ఉండగా నగరంపాలెం పోలీసు వారు పట్టుకుని అతని వద్ద నుండి (1) AC BLACK CLASSIC WHISKY (180 ML) -- 90 మరియు (2), HD ULTRA DELUXE WHISKY (180 ML) 40, మొత్తం 130 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అసెంబ్లీ సెగ్మెంట్లలో నేతల బుజ్జగింపుల పర్వం

(మొదటి పేజీ తరువాయి)

కారణంగా పార్టీ ఏ మేరకు దెబ్బతిన్నది..అనే అంశాలపై కూడా ఆరా తీసినట్లు తెలుసోంది. జరిగిన నష్టం..జరిగింది. ఇక నుంచి ఏం చేయాలి అన్న కోణంలో ఆరా తీస్తున్నారు. భౌవిష్యత్తులో ఇవి జరగకుండా చూసుకుంటానని హామీలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, అనేక అంశాలపై అభిప్రాయ బేధాలు ఉన్న నేపథ్యంలో వారిని ఏ విధంగా సముదాయించాలన్న విషయంలో ఎక్కడ సమస్యలేకుండా చూసేందుకు కొందరికి వారి గురించి అప్పజెబుతున్నారు. ఇప్పటికే నియోజక వర్గాలలో పార్టీ పరిస్థితిని అర్ధం చేసుకున్న ఎమ్మెల్యేలు అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు.

**సీనియర్లకు బుజ్జగింపులు, పదవుల హామీలు..?**

తప్పు ఎవరిదైనప్పటికీ రానున్న ఎన్నికల్లో క్రియాశీలంగా వ్యవహరించే విధంగా అందరిని కలుపుకుని పోవాలన్న సంకేతాలను అధిష్టానం సూచించిన నేపథ్యంమే కాకుండా పార్టీ కూడా మళ్ళీ అధికారంలోకి వస్తే వారికి సముచిత స్థానం ఇవ్వాలన్న భావనకు వచ్చినట్లు సమాచారం అందుతోంది. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలలో ఈ సమస్య ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే ఈ నియోజకవర్గాలకు సంబంధించిన అన్నీ వివరాలను తెలుసుకున్న ఆయా ప్రాంత ఎమ్మెల్యేలు కాయకల్ప చికిత్స చేస్తున్నారు.

**ద్వితీయశ్రేణి ఆగడాలకు చెక్ :**

నియోజకవర్గాలలో పార్టీ ఎందుకు బలహీనంగా ఉంది..పార్టీ శ్రేణులల్లోనే ఎందు అసంతృప్తి రగులు కుంది..అన్న అంశాలపై అధ్యయనం చేసిన ఎమ్మెల్యేలు కొందరు ద్వితీయశ్రేణి నేతలు చేస్తున్న కార్యక్రమాల కారణంగానే సమస్యలు ఉత్పన్నమవు తన్నట్లు తెలుసుకున్నారు. సమస్యలు సృష్టించే వారిని దూరం పెట్టాలని నిర్ణయం తీసుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నారు.

**ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోగా సెగ్మెంట్లు బలోపేతం:**

2024 ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోగా అసెంబ్లీ సెగ్మెంట్లను బలేపేతం చేయడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని అధిష్టానం దిశా నిర్ధేశం చేసినట్లు సమాచారం అందుతోంది. ఈలోగా నియోజవర్గంలోని అన్నీ సమస్యలను పరిగణలోకి తీసుకుని ఎక్కడ ఏమి చేస్తే విబేదాలు సమసి పోతాయో తెలుసుకుని వాటిని పరిష్కరించే విధంగా చూడాలని కూడా సూచించినట్లు తెలుసోంది. పార్టీకీ చేటు తెచ్చేవారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని కూడా అధిష్టానం సూచించినట్లు తెలుసుంది. మొత్తం మీద వైసిపి అధిష్టానం పల్నాడులోని ఏడు నియోజకవర్గాలలో ఉన్న సమస్యలపై మీరే స్వయంగా రంగంలోకి దిగి పరిష్కరించుకోవాలని సూచించడంతో ఎమ్మెల్యేలే రంగంలోకి దిగారు.

# జగన్ సిద్ధం సభల్లో అశుద్ధం మాట్లాడుతున్నాడన్న యరపతినేని

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై నిన్నటి రోజున అనంతపురం సిద్ధం సభలో జగన్మోహన్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం.వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారు.ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసు.. బూటకపు ప్రసంగాలు కాదు... దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి? ఎవరి పాలన స్వర్ణ యుగమో...ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం. రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేదుకు వైసీపీ నాయకులకు దమ్ముందా? జగన్ సిద్ధం అని సభలు పెట్టి..అశుద్ధం మాటలు చెపుతున్నాడు జగన్మోహన్ రెడ్డి. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్కు రాజకీయంగా చివరి చాన్స్.ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్మోహన్ రెడ్డి మడతపెట్టాడు.మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారు. రూ.10 రూపాయలు ఇచ్చి రూ.100 రూపాయలు దోచిన జగన్మోహన్ రెడ్డి సంక్షేమం గురించి చెప్పడమా ?రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు.ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోంది.వందల కోట్లు ఖర్చు చేస్తూ.... అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారు.జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు,తప్పుడు ప్రచారాలు.రూ.10 రూపాయలు ఇచ్చి రూ.100 రూపాయలు దోచేయడం జగన్ సంక్షేమం.సహజ వనరుల దోపిడీతో, స్కాం కోసమే స్కీం పెట్టాడు.దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి గా మారిన జగన్మోహన్ రెడ్డికి పేదల జీవితాల గురించి



మాట్లాడే అర్హత ఎక్కడిది.అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారు. సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే జగన్మోహన్ రెడ్డికి లేదు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి,స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారు.సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్మోహన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ప్రస్టేషన్ తో దాడులు ఎందుకు చేశారు.వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్మోహన్ రెడ్డికి, 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం.టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు,ఇన్నోవా కార్లు,నిరుద్యోగ భృతి,1.50 లక్షల టీచర్ పోస్టులు,రైతు రుణమాఫీ,అన్నదాత సుఖీభవ,పసుపు కుంకుమ,చంద్రన్న బీమా,అమరావతి, 16 లక్షల కోట్ల పెట్టుబడులు,10 లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయి.జగన్మోహన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు,కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో,ల్యాండ్, శాండ్,వైన్,మైన్ మాఫియా గుర్తుకొస్తాయి.జగన్మోహన్ రెడ్డి పేరు చెపితే అధిక ధరలు,పన్నులు,ఛార్జీల పెంపు,అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు,హింసా రాజకీయాలు గుర్తుకు వస్తాయి.ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి,రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్మోహన్ రెడ్డికి అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు.

## గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న మర్రి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టనంలోని పొలిరెడ్డిపాలెం నందు నిర్మాణం జరుపుకుంటున్న రామ్ శ్రీ హోమ్స్ అపార్ట్ మెంట్ లో వైసిపి నాయకులు మందలపు జగదీష్ చంద్ర ప్రసాద్ నూతన గృహ ప్రవేశ వేడుక జరిగింది. ఈ వేడుకలో శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు రమేష్, చాపలమడుగు గోవర్ధన్ , నార్నె హనుమంతరావు ,గడిపుడి దశరధరామయ్య , పెడవల్లి పుల్లారావు ,అత్తోట శ్యామ్ ,నాగూర్, తదితరు ఉన్నారు.

## ఆత్మీయ కలయిక



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలను జనసేన పార్టీ నరసరావుపేట నియోజకవర్గ సయ్యద్ జినాని తన ఇంటి వద్ద సోమవారం కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయాలపై చర్చించారు.

## కావమ్మ, మారయ్య దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ట



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలో శారదా హైస్కూలు రోడ్డులోని బెస్తపాలెం కావమ్మ, మారయ్య దేవస్థానంలో నూతన విగ్రహాలు ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ సంధర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలో సీతారాములు , లక్ష్మణ, ఆంజనేయ, గణపతి విగ్రహాలు ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సాపా వీర రాఘవులు, సాపా ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్త్ ఎస్టేట్ కి స్వేచ్ఛ లేదా?ఏపీయూడబ్ల్యూజే



చిలకలూరిపేట , మేజర్‌న్యూస్

అనంతపురం జిల్లా రాప్తాడు లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి కెమెరామెన్ పై జరిగిన దాడిని చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్నార్టీ సెంటర్ నందు కలకత్తా, చెన్నై జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించి కెమెరామెన్ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మార్వో ఆఫీస్ వరకు జర్నలిస్టులు ర్యాలీగా వెళ్లి సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వలికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పుల్లగూర భక్తవత్సలరావు మాట్లాడుతూ రాప్తాడు లో సాక్షాత్తు ముఖ్యమంత్రి సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి కెమెరామెన్ పై దాడి చేయడం జగన్ ప్రభుత్వం యొక్క పిరికిపంద చర్య అన్నారు. ఇండియాలోనే ఫోర్త్ ఎస్టేట్ అని పిలవబడే మీడియాకి ఈ రోజున వైయస్ జగన్ పాలనలో మీడియాకు స్వేచ్ఛ లేకుండా పోయిందని దీనిపై వెంటనే ముఖ్యమంత్రి స్పందించి దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని భక్తవత్సలరావు తెలిపారు. స్టేట్ కౌన్సిల్ మెంబర్ మస్తాన్ వల్లి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభలో స్వయానా మీడియాపై దాడి జరిగితే దీనికి ముఖ్య మంత్రి బాధ్యత వహించి వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి ఈనాడు విలేఖరి పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఏపీడబ్ల్యూజే తరపున మస్తాన్ వలీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షుడు అన్నలదాసు శేషగిరిరావు, సెక్రటరీ షేక్.అబ్దుల్ సత్తార్, ఏపీడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అల్లాబక్షు,ఎలక్ట్రాన్ మీడియా కార్యదర్శి మల్లాల కోటేశ్వరరావు, ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఎన్.బాబ్జీరావ్, నారాయణ స్వామి ఆంధ్రజ్యోతి, పోపూరి వెంకట్రావు, షేక్. ఫక్రు ద్దీన్,ఆలపాటిఆంజనేయులు, కుప్పం.కళ్యాణ్ చక్రవర్తి చుక్కా. విజయ్ కుమార్, విజయ్, ఉప్పల. బాలు, బొందలపాటి.వాసు , మురళి , దాసు, జగదీష్, సిద్ధిక్, నారాయణస్వామి,సలాసం శ్రీని వాస రావు,వెంకట్రావు,జరుగుల శ్రీనివాసరావు, మనోజు, మరియు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రుణాలు పంపిణీ

నరసరావుపేట మేజర్ న్యూస్

పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం అవరణలో జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారుల చేతుల మీదుగా 6 రకాల వెహికల్స్ ను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గతంలో జరిగిన నవోధయం ధరఖాస్తు చేసుకున్న 6 గురు లబ్దిదారులకు జగనన్న బడుగు వికాసం కింద మంజూరైన 6 రకాల వాహనాలను జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను,బ్యాంకు మేనేజర్లకు, జిల్లా అధికారులను జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న బడుగు వికాసంతో లబ్ది పొందిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు సకాలంలో బ్యాంకు రుణాలను తిరిగి చెల్లించాలని, బ్యాంకులు ఇచ్చిన జెసిబి, ఇతర వాహనాలను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు, దీనివల్ల బ్యాంకులు మరొక ఎస్సీ ఎస్టీ సభ్యులకు విరివిగా రుణాలను పొందవచ్చునని పేర్కొన్నారు. (1)బంక శ్రీనివాసరావు . అత్తులూరు ,అమరావతి మం డలం 60 లక్షల



విలువ కాలిగిన జెసిబి వెహికల్ .(2)ఈజర్ నరస రావు పేట మండలం 18 లక్షల విలువ కాలిగిన కార్ . (3) కోటేశ్వరరావు నరస రావు పేట మండలం రూ .9.50 లక్షల విలువ కాలిగిన డీజీర్ కారు.(4) ఏ సుబాషిణి నరసరావు పేట మండలం వారికి రూ . 16 లక్షల విలువ కాలిగిన స్కార్పియో కారు. (5) మురికిపూడి కళ్యాణి మాచవరం మండలం వారికి రూ.10 లక్షల విలువ కాలిగిన బడా దోస్త్ కారు. (6) యమ్. రమేష్ మాచవరం మండలం వారికి రూ.10 లక్షల కాలిగిన బడా దోస్త్ ను అంద జేశారు ఒకొక లబ్ధిదారునికి 45 శాతం సబ్సిడీ తొ ఈ వాహనం లభించనుంది.ఈ కార్యక్ర మం లో పల్నాడు జిల్లా అదికారులు నవోదయం నోడల్ ఆఫీసర్ కే సంజీవరావు, డిస్టిక్ ఇండస్ట్రియల్ ఆఫీసర్ పి. వెంకటేశ్వరరావు, యల్ డి యం శ్రీని వాసరామ్ ప్రసాద్ , డి ఆర్ డి ఏ పి డి బాలు నాయక్ ఆర్ అండ్ బి ఈ ఈ రాజ నాయిక్ డి యల్ డి ఓ లు గబ్రు నాయిక్ (గురజాల) వెం కటరెడ్డి (నర్సరావుపేట) సూధాకర్ (సత్తెనపల్లి) నర్సరావుపేట.ఎస్.బి.ఐ చీఫ్ మేనేజర్ మాదవి – నర్సరావుపేట కెనారా బ్యాంక్ మేనేజర్ గోపి నాయక్, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ అశోక్ నర్స రావుపేట. అమరావతి యూనియన్ బ్యాంక్ మేనేజర్ నీలోఫర్, డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బంక శ్రీనివాసరావు, మారి యాదాసు , మల్లెల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తన్నీరు జాన్ మృతికి రాజేష్ నాయుడు ఆర్థిక సాయం

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

పట్టణంలోని 16వ వార్డుకు చెందిన తన్నీరు జాన్ అనారోగ్యం కారణంగా సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆదేశాల మేరకు వారి అన్న మల్లెల కోటేశ్వరావు వార్డులోని వారి నివాసానికి వెళ్లి జాన్ గారి పార్థివదేహం వద్ద నివాళులర్పించారు. మట్టి కర్చులకు 10,000 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందచేశారు. జాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్ వలీ, ఎస్సీ ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా డైరెక్టర్ మైలా రాజేష్, తన్నీరు సత్యనారాయణ, కుంచాల అంకమ్మరావు, సతీష్ బొంత రమణయ్య, చంటి తదితరులు వున్నారు.



# దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు సిద్ధమా...!?

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారని, ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసునని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బూటకపు ప్రసంగాలు కాదు.. దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు.

ఎవరి పాలన స్వర్ణయుగమో...ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం..! రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేదుకు వైసీపీ నాయకులకు దమ్ముందా..!? “జగన్” సిద్ధం అని సభలు పెట్టి...అశుద్ధం మాటలు చెపుతున్నాడు...2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే “జగన్” కు రాజకీయంగా చివరి చాన్స్ అని ఆయన ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్ మడతపెట్టాడు...మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారు. రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు. ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోంది. వందల కోట్లు ఖర్చు చేసూ అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు

**మాజీ మంత్రి “కన్నా” సవాల్**



పెడుతున్నారు. “జగన్” నోటి నుంచి వచ్చేవన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు.దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రి గా మారిన జగన్ కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. అన్ని వర్గాలను మోసం చేసిన “జగన్” కు సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే లేదన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారు. సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ఫ్రస్టేషన్ తో దాడులు ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్ కు, 5 కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారు. ఎస్.సి., ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారు. చంద్రబాబు పేరు చెబితే దళితులకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు, ఇన్నోవా కార్లు, నిరుద్యోగ భృతి, 1.50 లక్షల టీచర్ పోస్టులు, రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ, పసుపు కుంకుమ, చంద్రన్న బీమా, అమరావతి, 16లక్షల కోట్ల పెట్టుబడులు, 10 లక్షల ఉద్యోగాలు, పోలవరం గుర్తుకు వస్తాయి.

జగన్ రెడ్డి పేరు చెబితే బాబాయిపై గొడ్డలి వేటు, కోడికత్తి శీను, ప్రభుత్వ టెర్రరిజం, క్విడ్ ప్రోకో, ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియా గుర్తుకొస్తాయి. జగన్ పేరు చెపితే అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింసా రాజకీయాలు గుర్తుకువస్తాయి. ఇరిగేషన్ ప్రాజెక్టులను రివర్స్ చేసి, రైతుల సబ్సిడీల నిలిపివేసిన జగన్‌కు అసలు రాయలసీమలో సభ పెట్టే అర్హతే లేదన్నారు.

# హామీలను అమలు చేయడంలో జగన్ ప్రభుత్వం విఫలం:మద్దిరాల గంగాధర్

పెదకూరపాడు మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ విడుదల చేసిన ప్రకటన ద్వారా మాట్లాడుతూ నిన్న అనంత పూర్ జిల్లాలో రాప్తాడు నియోజక వర్గంలో జరిగిన సిద్ధం. సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడు తెలుగు దేశంపార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద చేసిన మోసపూరి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని గంగాధర్ తెలిపారు. చంద్రబాబు మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదని చంద్రబాబు పేరు చెబితే ఏ పథకమైన గుర్తొస్తుందా అని అనటం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాజ కీయ అజ్ఞానానికి నిదర్శనం. అని గంగాధర్ అన్నారు. చంద్రబాబు మొదటిసారి ముఖ్యమంత్రిగా ఉన్న పుడు డ్వాక్రా సంఘాలు ఏర్పాటు మహిళలను ఆర్థికంగా ఆదుకోవడం జరిగింది.. మహిళలకు దీపం పథకం



తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుది అని గంగాధర్ అన్నారు. వృద్ధాప్య పింఛన్‌ని 200 నుంచి ఐదు రెట్లు పెంచి రూ.1000చేసి మళ్లీ ఐదు రెట్లు పెంచి రెండు వేల రూపాయలు చేసిన ఘనత చంద్రబాబుది. పేద వారికి పక్కా గృహాలు ఏర్పాటు చేయడానికి ప్రతి పేదవాడికి 250000 రూపాయలు ఇవ్వడం జరిగింది.. దేశంలోనే ఎక్కడా లేని విధంగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ముస్లిం మహిళలకి చంద్రన్న షాదీ తుఫాన్ అందించిన ఘనత చంద్రబాబుది. వివిధ కులాల వారికి పెళ్లి కానుక అమలు చేయడం జరిగింది. పేద ప్రజలకి ఎస్సీ బీసీ మైనార్టీ వర్గాల వారికి పండగ సమ యాల్లో సంక్రాంతి కానుక రంజాన్ తోఫా క్రిస్టమస్ కానుక అందించిన ఘనత చంద్రబాబు గారిది అని గంగాధర్ అన్నారు. ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీ విద్యార్థులకు చంద్రన్న విదేశీ విద్య అందించిన ఘనత చంద్ర బాబుది, వివిధ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి ఆర్థిక చేయూతని అంది ంచింది చంద్రబాబే అని అన్నారు. కార్మిక సోదరుల కోసం చంద్రన్న బీమా అందించింది చంద్రబాబు, దేశంలో ఎక్కడా లేని విధంగా ఇమాం. మౌజనులకి పాస్టర్లకి జీతాలు ఇచ్చిన ఘనత చంద్రబాబు గారిది. బీసీలకి ఆదరణ పథకం కింద వారు వారి వారి కులవృత్తులు చేసుకునే వారికి అనేక పనిముట్లు అందించారు. అభివృద్ధి సంక్షేమం జరిగిందంటే అది ఒక నారా చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాత్రమే జరిగింది అని గంగాధర్ అన్నారు. 2014లో ప్రతిపక్ష నాయకుడు హోదాలో పాదయాత్రలో ప్రజలని అనేక మోసపూరిత హామీలిచ్చి నమ్మించి అధికారం వచ్చినాక మోసం చేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఒక వైసీపీ ప్రభుత్వమే. బీసీలకు సంబ ంధించి వివిధ కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి వాటికి నిధులు కేటాయించ కుండా వాటిని నిర్వర్యం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది. అని గంగాధర్ అన్నారు. ఇస్లామిక్ బ్యాంకు కు ఏర్పాటు చేస్తానని చెప్పి ఐదు సంవత్సరాలు కాలయాపన చేశారు. సంపూర్ణ మద్యపానం నిషేధం చేసి తర్వాత 2024లో మిమ్మల్ని ఓట్లు అడుగుతానని చెప్పిన వ్యక్తి ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అదే మద్యం కార్పొరేషన్ బాండ్లు 20 సంవత్సరాలకి తాకట్టు పెట్టి వైయస్ జగన్మోహన్‌రెడ్డి కదా.. అని గంగాధర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కుక్కటివేలతో పెకలించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని గంగాధర్ అన్నారు.

# సిద్ధం సభలతో ప్రతిపక్ష పార్టీల వెన్నులో వణుకు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

రాష్ట్రమంతటా ఎక్కడ చూసిన సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'సిద్ధం' సభల గురించే మాట్లాడుకుంటున్నారని, ఆదివారం జరిగిన రాప్తాడు సభకి సీమ నలుమూలల నుండి 10 లక్షలకు పైగా తరలి వచ్చిన ప్రజలను చూసి ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుట్టిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు అన్నారు. పట్టణంలోని తన నివాస గృహంలో సోమవారం రాజేష్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ... సీమలో మొదటి నుండి సీఎం జగన్ మోహన్ రెడ్డిగారికి అశేష ప్రజాధారణ ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీలు తమ మీడియాతో ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని ఎంత

**వైయస్సార్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు**



రుద్దాలని ప్రయత్నం చేసినా, జనాలు 'సిద్ధం' సభలకు పోటెత్తడంని చూస్తుంటే మరోసారి ఎన్నికలలో సీఎం జగన్‌కి జనాలు బ్రహ్మరథం పడుతున్నారనేది స్పష్టం అవుతోందని చెప్పారు. జగన్ మరోసారి సీఎం అవ్వడం అనేది నల్లేరు మీద నడకే అని స్పష్టం అవుతోందని చెప్పారు. నేను ఉన్నాను... నేను విన్నాను... అని పేద ప్రజల పక్షపాతిగా ముందుకు వెళుతున్న జగన్మోహన్ రెడ్డి నేడు రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద వర్గాల ప్రజలకు అన్నీ తానై పెద్ద దిక్కుగా వారి సంక్షేమం, బాగోగులు చూసుకుంటున్నారని కొనియాడారు. రాప్తాడు సభకు సంబంధించిన వీడియోస్ ని చూస్తే సీమ లో ఉన్న జనాలు మొత్తం ఇక్కడే ఉన్నారా అన్నట్టుగా అనిపించిందన్నారు. ఎన్ని కూటములు వచ్చినా జగన్ ప్రభంజనాన్ని ఆపలేరని ఉద్ఘాటించారు.

## పేదలకు వస్త్రాలు పంపిణీ



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:

స్వర్గీయ వీరమాచినేటి సుభాస్ చంద్రబోస్ పేరుమీదుగా ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు పేదలకు సహాయ సహకా రాలు అందిస్తున్నట్లు రోటరీక్లబ్ మాజీ సెక్రటరీ తుమ్మల సత్యప్రసాద్ అన్నారు. ఆదివారం స్వర్గీయ రొటేరియన్ వీరమాచినేని సుభాష్ చంద్రబోస్ పంచమ వర్ధంతిని పురస్కరించుకొని తుమ్మల సత్యప్రసాద్ పలు సేవా కార్యక్రమాలు చేశారు. స్థానిక రింగ్‌రోడ్డు సెంటర్‌లోని బోస్‌గారి పెట్రోల్ బంకులో రొటేరియన్లు డాక్టర్ రామకోటయ్య, పఠాన్ నాగూర్‌వలి, కోనేరు శంకర్‌రావు, లగడపాటి వెంకటేశ్వర్లు, ఇక్కుర్తి శంకర్ల చేతుల మీదుగా పేదలకు చీరలు, పంచెలు, టవల్లు పంపిణీ చేశారు. వివేకానంద అనాథ ఆశ్రమానికి ఇన్వర్టర్ బ్యాటరీని తుమ్మల సత్యప్రసాద్ విరాళంగా అందించారు. ఈ సందర్భంగా సత్యప్రసాద్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ పేరుమీదుగా ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు రోటరీక్లబ్ ఫౌండేషన్‌కు రూ.3లక్షలు విరాళంగా అందిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పేదలకు అన్నవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు డాక్టర్ గోనిగుంట్ల శ్రీకాంత్, చెరుకూరి నరసింహారావు, కర్నాటి వాసు, ఆలేటి కోటేశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, మేడం నాగేశ్వరరావు, అన్నపురెడ్డి నాగార్జునరెడ్డి, పెట్రోల్ బంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ఏర్పాటుచేయాలి



మాచవరం మేజర్‌న్యూస్

మాచవరం మండలం చెన్నాయపాలెం గ్రామంలోని రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో నాగమయ్య స్వామి స్వయంభుగా వెలిసిన ప్రాంతానికి భక్తులు గత రెండు సంవత్సరాలుగా, ఎంతో భక్తి, శ్రద్ధలతో పూజలో పునస్కారాలు చేస్తున్నారు. భక్తులు మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో భక్తుల సౌకర్యార్థం రహదారిని కల్పించుకోవడానికి గాను, గ్రామ రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు మట్టి రోడ్డు ఏర్పాటు చేసుకోవడానికి సహకరించవలసిందిగా భక్తులు కోరుకుంటున్నారు. సూర్యన్యూస్ ద్వారా తమ విజ్ఞప్తులను సంబంధిత అధికారులకు సమస్యలను తెలియజేశారు. గ్రామ పెద్దలు, మండ్ల చినరామ కోటయ్య, సిట్టే రమణారెడ్డి జక్కుల కృష్ణ, ఎంపీటీసీ శ్రీనివాసరావు నాయక్, వీర్ల శ్రీనివాసరావు సర్పంచ్ పెదరాంకోటయ్య ఒట్టే రామ్‌రెడ్డి శివ నాయక్ గున్నయ్య లక్ష్మీబాయి, పలువురు భక్తులు పాల్గొన్నారు

## మార్చి 9న పిడుగురాళ్లలో జాతీయ లోక్ అదాలత్

పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్

న్యాయ సేవాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్, అన్నాడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు మండలం న్యాయ సేవాధికార సంస్థ పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా సత్తనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) పిడుగురాళ్ల మండల న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఫుల్ అడిషనల్ ఇంచార్జి చైర్మన్ కమ్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఏ తౌషిద్ హుస్సేన్ నేడు ఒక ప్రకటనలో తెలియజేసినారు. కావున పిడుగురాళ్ల కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజి పడదగిన కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులను, కుటుంబ తగాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులు (ముందస్తు రాజీలను) తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలియజేసినారు. తద్వారా కక్షి దారులకు సమయము, ధనము ఆదా అవుతుందని తెలియజేశారు. ది.9-3-2024న 2వ శనివారం పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ జరుగును కావున ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసు వారు సదర్ కేసులలో ముద్దాయిలకు ఈఅవకాశాన్ని సద్వినియోగించుకోవలసినదిగా తెలియజేశారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ శోబయాత్ర



విజయపురి సౌత్, మేజర్‌న్యూస్

విజయపురి సౌత్ గ్రామంలో ఈరోజు చత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకొని గ్రామం పురవీధుల్లో విజయపురి చత్రపతి శివాజీ సైన్యం ఆధ్వర్యంలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించడం జరిగింది. విదేశీ రాజుల దండయాత్రను అడ్డుకొని భారతదేశ సంస్కృతి నాశనం చేయాలని మోకాలాలకు సింహ స్వప్నంగా నిలిచారు. భారతదేశం సనాత ధర్మాన్ని కాపాడి అపజయం లేని ఎన్నో యుద్ధాలు చేసి తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులతో భవాని ఖడ్గం ధరించి చత్రపతి శివాజీ మహారాజ్ గా పేరుగావించి భారతదేశ చరిత్రలో హిందూ ధర్మ దివిటిగా నిలిచాడు. ఆయనను స్మరించుకుంటూ ఈ శోభాయాత్ర చేయటం తమకు ఎంతో గర్వంగా ఉందని చత్రపతి శివాజీ సైన్యం సభ్యులు తెలిపారు.

## వివాహ నిశ్చితారథానికి రాజేష్ నాయుడు హాజరు



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

పట్టణంలోని నన్నపనేని వెంకటరత్నం కన్వెన్షన్స్ లో వైయస్సార్ సీపీ నాయకులు గట్టా హేమ కుమార్, సుప్రియ దంపతుల కుమార్తె భవ్య, వివాహ నిశ్చితార్థం సోమవారం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఈ కార్యక్రమానికి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, గబ్బిటి బాలసుబ్రహ్మణ్యం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ తలహ ఖాన్, పంగులూరి వెంగళ రాయుడు, పెన్నా సాంబశివరావు, గుంజి వీరాంజనేయులు, గుంజి బాజీ, షేక్ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## మార్బుల్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



నరసరావుపేట మేజర్ న్యూస్

నరసరావుపేట మార్బుల్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ గా వేముల పాండు రంగ, వైస్ ప్రెసిడెంట్ జేష్ట చిన్న లు ఎన్నికయ్యారు. సోమవారం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సూపు మస్తాన్ ట్రెజరర్, ఎస్ కే బిలాల్ ప్రధాన కార్యదర్శి, నాగం మల్లీ సహాయ కార్యదర్శులుగా రాఖీ కృష్ణం శెట్టి కొండలు ఎన్నికయ్యారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పై కేసు నమోదు

రెంటచింతల మేజర్ న్యూస్

మండల కేంద్రమైన మంచికల్లు గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన వివాదంలో 9 మంది పై హత్యాయత్నం కేసు 307 సెక్షన్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై కెవి నారాయణరెడ్డి తెలిపారు, తెలుగుదేశం పార్టీ గోగుల వెంకట్రామిరెడ్డి మరో ఎనిమిది మంది వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన మేకపోతుల ఈశ్వర్ రెడ్డి పై మారునాయుధాలతో దాడి లో తలకు బలమైన గాయమైనట్లు బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు, గురజాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అనంతరం నరసరావుపేట ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు, గ్రామంలో ముందు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## కలెక్టర్ స్పందన కు 120 ఫిర్యాదులు

నరసరావుపేట మేజర్ న్యూస్

పల్నాడు జిల్లా నరసరావుపేట కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో సోమవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీ అజయ్ కుమార్, పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వీసీ శ్రీనివాసరెడ్డి, పీఏటి టూ స్పెషల్ కలెక్టర్ నారద ముని , తదితరులు ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. సుమారు 120 మంది అర్జీలను అధికా రులకు అందజేశారు. అందిన అర్జీలను సంబంధిత శాఖలకు అందజేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ధూర ప్రాంతాల నుండి వచ్చి న అర్జీదారులకు రెడ్ క్రాస్ సొసైటీ ఉచిత భోజన వసతిని ఏర్పాటు చేసింది.

## ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాగ పని చేస్తున్న వ్యవస్థ వాలంటీర్ల వ్యవస్థ



ఈపూరు, మేజర్‌న్యూస్

మండల కేంద్రం అయిన ఈపూరు గ్రామం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమ వారం వాలంటీర్ల కు వదనం సేవా మిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంనిరహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి లాగా వాలంటీర్లు పని చేయటం వలనే ప్రభుత్వం యెక్క సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందజేయగలుతున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి పేదవాడికి ప్రభుత్వం దగ్గరా ఉండాలని వారి అవసరాలు తెలుసుకొని వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. అలాగే వాలంటీర్ లు ఎక్కడా కూడా డబ్బుకిలోబడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పార్టీ లను చూడకుండా సంక్షేమంఅందించటం ఆనందకరమని అన్నారు. ఇలాంటి ఆలోచన చేయటం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే సాధ్యం అని అన్నారు. సచివాలయం,రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ లను నిర్మించి గ్రామాల లోనే గ్రామ స్వరాజ్యం ను తీసుకొచ్చామని తెలిపారు. గతం లో జన్మభూమి కమిటీ లు పార్టీ లు చూసిపార్టీ కండువా కప్పుకుంటేనేసంక్షేమం అందిస్తామనిఅన్న ఆనాటి ప్రభుత్వం ను రూపుమాపి పేదల ప్రభుత్వం ను ఏర్పాటు చేసుకోగలిగి పేదల ప్రభుత్వంగా పరిపాలనను అమలుచేస్తున్నామని తెలిపారు. ఈనియోజకవర్గంలో కూడా వాలంటీర్ వ్యవస్థ ద్వారా అనేక సంక్షేమ పథకాల తో పాటు అభివృద్ధి చేశామని అన్నారు. వినుకొండ లోని మంచినీటి సమస్య కు శాస్వత పరిస్కారం చూపామని వాటితో పాటు గా వినుకొండ కొండ పైకి ఘాట్ రోడ్డు తో పాటు గుడి నిర్మాణం చేస్తున్నామాని,వంద పడకల ఆసుపత్రి నిర్మాణంకు అనుమతులు మంజూరు చేయటం తో పాటు నిధులు కూడా విడుదల చేశారని తెలిపారు. విద్యార్థులకు నూతనంగా స్కూల్ లు,మైనారిటీ లకు స్కూల్, కాలేజీ తో పాటు హాస్టల్ నిర్మాణం చేయనున్నారని తెలిపారు. ఈ మండలం లోనే మండల ప్రజా పరిషత్ కార్యాలయం ను నిర్మాణం చేశామని,అలాగే ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం లో ఉంది త్వరలోనే ప్రారంభం చేయనున్నారని తెలిపారు. వీటితో పాటు పలు గ్రామాల్లో సిసి రోడ్లులతో పాటు గతం లో ఇక్కడ పది సంవత్సరాలు ఎమ్మెల్యే గా చేసిన ఆయన గ్రామం కు కూడా మన ప్రభుత్వం లో రోడ్ లు వేశామని గుర్తుచేశారు. అవినీతి తప్ప అభివృద్ధి తెలియని ఆంజనేయులుకి ప్రజలు తొందర లోనే బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి విద్యా విహార్ 18 వ వార్షికోత్సవ వేడుకలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

శ్రీ సత్యసాయి విద్యా విహార్ 18 వ వార్షికోత్సవం మరియు పాఠశాల వ్యవస్థాపకులు స్వర్గీయ నిమ్మగడ్డ ప్రసాదరావు 3వ జయంతి వేడుకలు మాచర్ల పట్టణంలోని శ్రీ సత్య సాయి విద్యా విహార్ నందు సోమవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూరపనేని సుబ్రమణ్య ప్రసాద్ , డాక్టర్ ఎం రామలింగా రెడ్డి , వంశికృష్ణ , డాక్టర్ రామకోటయ్య , హాజరయ్యారు. పాఠశాలలో ఉన్న నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ విగ్రహానికి ముఖ్య అతిథులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి సేవలు అభినందనీయం అని అన్నారు. సత్య సాయి విద్య విహార్ పాఠశాలను మాచర్లలో నెలకొల్పడానికి స్వర్గీయ నిమ్మగడ్డ ప్రసాద రావు, జక్కా శ్రీనివాసరావు కృషి , పట్టుదల మరువలేనిదని, పాఠశాల స్థాపించి పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యను అందించడం పట్టణానికే గర్వకారణం అని, 40 మందితో 2006 లో మొదలైన పాఠశాల ప్రయాణం 2024 ప్రస్తుతం 440 మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందించే స్థాయికి ఎదగడం మనందరకు గర్వకారణం అని, నిమ్మగడ్డ లక్ష్మీ ప్రసాద్ మరణానంతరం పాఠశాల భాధ్యతను అక్కినేని అనిల్ కుమార్ , జక్కా శ్రీనివాసరావు , ప్రిన్సిపల్ రమాదేవి అద్భుతంగా పర్యవేక్షితున్నారన్నారు. సత్యసాయి సేవా సమితి ద్వారా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటుచేసి ఎంతో మంది పేదలకు ఉచితంగా వైద్యము , మందులు పంపిణీచేయడం, హాస్పిటల్ రోగులకు అన్నదానం లాంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమని సత్యసాయి సేవా సమితికి, పాఠశాలకు తమ సహాయ సహకారాలు తప్పనిసరిగా ఉంటాయని ముఖ్య అతిథులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా ఉత్తమ విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి

వినుకొండ మేజర్‌న్యూస్

గత కొన్ని నెలలుగా వినుకొండ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్నటువంటి స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు ఇవ్వట్లేదని వాళ్లపై రాజకీయ ఒత్తిళ్లు ఎక్కువ అయ్యాయని గత సంవత్సరం నుండి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్వచ్ఛభారత్ కార్మికులకు వెంటనే జీతాలు ఇవ్వాలని వారిపై జరుగుతున్నటువంటి రాజకీయ వొత్తిల్లను అరికట్టాలని సోమవారం AITUC నాయకత్వం ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా నరసరావుపేటలో DPO జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ రెడ్డిని AITUC ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, వైదన్ వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, వరహాలు, తదితరులు కలిసి DPO భాస్కర్ రెడ్డి కి స్వచ్ఛభారత్ కార్మికులు ఎదుర్కొన్నటువంటి సమస్యలు చెప్పడం జరిగింది. సమస్యలకు స్పందించిన భాస్కర్ రెడ్డి వెంటనే స్పందించి వినుకొండ నియోజకవర్గంలో ఉన్నటువంటి సంబంధిత అధికారులకు లకు ఫోన్లు చేసి వెంటనే స్వచ్ఛభారత్ కార్మికులకు జీతాలు ఇవ్వాలని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కొప్పెర మల్లికార్జున, స్వచ్ఛభారత్ కార్మికులు ముప్పాళ్ళ మల్లేశ్వరరావు, సుండు పేరయ్య, మనం నరసింహారావు, బందుల నాగమ్మ, బందల రూతమ్మ, బందుల కోటేశ్వరమ్మ, బొక్క మార్కు, తదితర స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్ట్ జర్నలిస్టుపై దాడి అమానుషం: పెంటేల బాలాజీ

చిలకలూరిపేట మేజర్ న్యూస్



నిజాలు వెలికితీసే కలాలపై, ప్రశ్నించే గళాలపై భౌతిక దాడులకు పాల్పడటం అప్రజాస్వామికమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్ పెంటేల బాలాజీ ఖండించారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాప్తాడులో వైసీపీ సభ దగ్గర ఉద్యోగ విధుల్లో ఉన్న ఫోటో జర్నలిస్ట్ శ్రీ కృష్ణపై ఆ పార్టీ మూకలు చేయడం అమానుషమని, అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు సైతం అడ్డుకోకపోవడం దుర దృష్టకరమన్నారు. స్వయాన ఏపీ సీఎం జగన్ సభలో దాడి జరగడం, పార్టీ పెద్దలు సైతం దీన్ని ఖండించటం పోవడం ఎటువంటి సంకే తాలు అందిస్తున్నారని ప్రశ్నించారు. జగన్ శాడిస్ట్ చర్యలు, చేష్టలతో రాష్ట్రం అధోగతి పొందిందని మండి పడ్డారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యోదయాన్ని ఆపాలని ప్రయత్నిం చటం ఎంతటి అవివేకమో,, ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూడటం అంతే అవివే కమని వెల్లడించారు. జగన్ రెడ్డిపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు పూనుకుంటున్నారని, ప్రశ్నించే నాయకులపై తప్పులు కేసులు పెట్టి వేధిస్తున్నారని విమర్శించారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ కు వస్తున్న ఆదరణ చూసి సహించలేక, పవన్ కళ్యాణ్ నోరువిప్పితే వచ్చే నిజాలు విని సహించక లేక ఆయన సభలకు అనుమతులు నిరాకరిస్తున్నారని, తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని మండి పడ్డారు. ఐదేళ్ల కాలంలో ప్రశ్నించే గళాలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం, చీకటి జీఓలు అమలు చేస్తూ నిర్భంధించడం తప్ప చేసిందేమి లేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా వెనుకంజలోకి నెట్టారన్నారు. నిజాలు వెలికితీసే కలాలపై , ప్రశ్నించే గళాలపై చేయిస్తున్న దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

# వైసీపీ నుండి 25కుటుంబాలు టిడిపిలో చేరిక

**జగన్ పాలనలో దళితులకు అన్యాయం - 27 ఎస్సీ సంక్షేమ పథకాలను నిలిపివేసిన వైసిపి ప్రభుత్వం**

**జగన్ రెడ్డి పాలనలో దళితులపై పెరిగిన దాడులు - వైసీపీని సాగనంపేందుకు సిద్ధంగా ప్రజలు**

**పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**

వినుకొండ మేజర్ న్యూస్ :మండలం నీలగంగవరం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన 25 దళిత కుటుంబాలు అధికారం వైసిపి నుండి టిడిపిలో చేరారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు, టిడిపి నాయకులు ముత్తినేని ఏడుకొండలు ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సమక్షంలో సోమవారం ఏనుముల నరసయ్య, ఏనుముల పెద్ద పాఖీర్,ఏనుముల చిన్న పాఖీర్,ఏనుముల నగేష్,ఏనుముల ఇమ్మానుయేలు, కందుల చిన్న రత్తయ్య,ఏనుముల పెద్ద కోటయ్య, మురుగుల సుదర్శన్, కావలకుంట కోటేశ్వరరావు, మురుగుల అబ్రహం,ఏనుముల జాన్ బాబు, ఏనుముల మరియబాబు, ఏనుముల ప్రభు దేవా,ఏనుముల గణేష్,ఏనుముల పాలు రాజు,చీకటి దేవయ్య,శిఖ గౌతమ్ రాజు, ఏనుముల లోకయ్య, పాపగంటి లాజర్, ఏనుముల నగేష్,రెడ్డీబోయిన కోటేశ్వరరావు లు పార్టీలో చేరగా ఆయన పార్టీ కండువాళ్ళతో సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గారు మాట్లాడుతూ జగన్ రెడ్డి దళితులకు చేసిన మోసాన్ని గుర్తించి నీలగంగవరం నుండి దళితులు పార్టీలో చేరటం జరిగిందన్నారు. 2019 ఎన్నికల్లో ఒక్క అవకాశం అంటూ ముద్దులు పెట్టి గద్దెనెక్కిన జగన్ రెడ్డి దళితులపై దాడులు చేయించడమే కాక గొంతెత్తి మాట్లాడిన దళితులపై దాడులు అక్రమ కేసులు



బనాయించి ద్రోహం చేశాడని అన్నారు. టిడిపి హయాంలో ఎస్సీల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేసి అన్యాయం చేసింది అన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించి దళితుల సంక్షేమానికి నాడు టిడిపి ప్రభుత్వం ఖర్చు చేస్తే సైకో జగన్ రెడ్డి ప్రభుత్వం సబ్ ప్లాన్ ఎత్తివేసింది అన్నారు. నాడు టిడిపి ప్రభుత్వం దళితుల సంక్షేమానికి 40,000 కోట్లు ఖర్చు ఖర్చు చేసి ఆదుకోవడం జరిగిందని, నాడు జగన్ రెడ్డి ప్రభుత్వం ఒక చేత్తో పదివేలు ఇచ్చి మరో చేత్తో లక్ష రూపాయలు దోచుకుంటూ మోసం చేస్తున్నాడని అన్నారు. దళితవాడలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తే నేడు జగన్ రెడ్డి ఎస్సీ కాలనీలో కూడా ముక్కుపిండి కరెంటు బిల్లులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. నేడు దళితులపై జరుగుతున్న దాడులను దళిత సంఘాలు ఖండిస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడనివ్వకుండా అక్రమ కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ను వేధించి చంపడం, చీరాలలో మాస్క్ పెట్టుకోలేదని దళిత యువకుడు కిరణ్ ను కొట్టి చంపడం, గుంటూరు జిల్లాలో రమ్యను, సీఎం సొంత జిల్లాలో నాగమ్మ హత్య చేయటం లాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయని జగన్ రెడ్డి పాలనలో నిత్యం దళితులపై దాడులు, దుర్మార్గాలు జరుగుతూనే ఉన్నాయని ఇటువంటి సైకో పాలను తరిమికొట్టేందుకు దళితులు ఐక్యంగా సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. జనసేన టిడిపి సంయుక్త ప్రభుత్వం రాగానే ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపడంతో పాటు, 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దళిత సంక్షేమం కోసం ఖర్చు చేసేందుకు చంద్రబాబు నాయుడు గారు హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మద్దూకూరి రామబ్రహ్మం, మక్కెన కొండలు, బోడిపూడి గోవిందరాజులు, యర్రాంరెడ్డి అంజి రెడ్డి, మాదల చిరంజీవి, మాదల క్రిష్ణ, కర్నాటి వెంకట రెడ్డి, చల్ల ప్రసాద్, వజ్రాల క్రిష్ణ రెడ్డి, కానాల వెంకటేశ్వర రెడ్డి, యాదగిరి రామయ్య, కొండపల్లి బ్రమయ్య, మక్కెన రమేష్, పాల్గొన్నారు.

# జగన్ ఐదేళ్ల విధ్వంసంపై చర్చకు వైకాపా సిద్ధమా?: మాజీ మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

సిద్ధం అంటూ ఊరూరా సభలు పెడుతున్న సీఎం జగన్ 5ఏళ్ల విధ్వంసంపైనా చర్చకు సిద్ధమా? అని మాజీమంత్రి, తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు సవాలు విసిరారు. సోమవారం తన నివాసంలో విషయాలపై మీడియాతో మాట్లాడారు. . రూ.10ఇచ్చి రూ. 100 దోచుకోవడమే జగన్ సంక్షేమా అని ప్రశ్నించారు. అందుకే వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రజావేదిక కూల్చడంతో మొదలైన విధ్వంసం, పోలవరంతో మొదలైన రివర్స్ గేర్స్, అమరావతి ఉసురుతీస్తూ మొదలు పెట్టిన మూడుముక్కలాట, కోడికత్తి డ్రామా, గొడ్డలి వేటు రాజకీయం... ఇలా జగన్ ఎన్ని విధాల రాష్ట్రానికి చేటు చేశాడో చెప్పడానికి మేం సిద్ధం... చర్చకు సిద్ధమా? అని వైకాపాపై నిప్పులు చెరిగారు. సిద్ధం సభల పేరిట జగన్ ఊరూరా ప్రజల్ని మళ్లీ మోసగించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎవరిది అభివృద్ధో, ఎవరిది విధ్వంస పాలనో ప్రత్యేకించి చెప్పాల్సిన పనే లేదని జగన్ పాలన ప్రతిఅడుగు అందుకే ఉదాహరణే అన్నారు ప్రత్తిపాటి. అందుకే ఈ బూటకపు ప్రసంగాలు మాని వైకాపా నాయకులకు దమ్ముంటే బహిరంగ చర్చలకు రావాలన్నారు . వస్తే ఎవరిది స్వర్ణయుగమో, ఎవరిది రాతి యుగమో మరోసారి ప్రజల ముందే తేలిపోతుందని తెలిపారు ప్రత్తిపాటి. 2019లో తనకు వచ్చిందే చివరి ఛాన్స్ అని జగన్‌కు తెలియబట్టే అంతులేని దోపిడీ పర్వానికి తెరలేపాడని, ఇసుక, మైనింగ్, మద్యం, కాంట్రాక్టుల్లో వేల కోట్లు దోచేశారని, హత్యలు, అరెస్టులు, కూల్చివేతల రాజకీయాలతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాని ఫలితమే ఇప్పుడు రాష్ట్రంలో ఏ మూలకెళ్లినా, ఏ ఊరు చూసినా విధ్వంసం తప్ప అభివృద్ధి జాడలేకుండా పోయిందన్నారు. చేసింది చాలక ఇప్పుడు మళ్లీ ప్రజా డబ్బుతోనే సిద్ధం సభలతో అలవాటైన అబద్దాలనే వండివారుస్తున్నారని, కానీ జగన్‌కు కర్రుకాల్చి వాతపెట్టడం ఖాయమన్నారు ప్రత్తిపాటి. దేశంలోనే అత్యంత ధనిక సీఎంగా ఉన్న జగన్‌కు పేదల గురించి మాట్లాడే అర్హత.. అన్నివర్గాల్ని



మోసం చేసిన సైకోకు సామాజిక న్యాయం ఊసెత్తే నైతికత ఉందా? సాగునీటి ప్రాజెక్టుల్ని గాలికి వదిలేసి, రాయలసీమను ఎండబెట్టిన ద్రోహి అసలు ఆ ప్రాంతానికి తానేం చేశాడని చెప్పుకుంటాడని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పుడు జగన్ పేరు చెబితే రాష్ట్రంలో గుర్తొచ్చేది అధిక ధరలు, పన్నులు, ఛార్జీల పెంపు, అప్పులు, మోసాలు, దొంగ ఓట్లు, ఫ్యాక్షన్ వేధింపులు, రక్తచరిత్రలే అన్నారు ప్రత్తిపాటి. ఈ వాస్తవాలను దాచి పెడుతు న్న సిద్ధం సభలు విజయవంతమై ఉంటే మీడియాపై గ్యాంగ్ దాడులు ఎందుకు చేస్తోందని మండిపడ్డారు. రిపోర్టర్లు, కెమెరామెన్‌లే లక్ష్యంగా చేసుకుని ఎందుకు హింసకు పాల్పడుతున్నారో సమాధానం చెప్పాలన్నారు. జగన్ విముక్త ఆంధ్రప్రదేశ్ ప్రభంజనంలో త్వరలో వీళ్లంతా కొట్టుకునిపోవడం ఖాయమని ప్రత్తిపాటి అన్నారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## అన్ని దానాల కన్నా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణం కాపాడే రక్తదానం చాలా గొప్పది

**జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్ సైదా**



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:

స్థానిక ఎస్ఎంఎస్ గార్డెన్‌లో దిల్ సే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన జాన్ సైదా సమాజంలో రక్తదానం పట్ల అవగాహన పెంచటానికి ఇటువంటి రక్తదాన శిబిరాలు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు రక్తదాతగా మారి రక్తం కొరత లేని సమాజం కొరకు కృషి చేయడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దిల్ సే ఫౌండేషన్ వారికి 20 వేల రూపాయలు అందించి ఇటువంటి మంచి కార్యక్రమాలు మరిన్ని చేయాలని మనస్పూర్తిగా అభినందించారు. అనంతరం దిల్ సే ఫౌండేషన్ సభ్యుడు అయిన రహమాన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేయించి , రక్తదాతలను అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట కౌన్సిలర్ జాలది సుబ్బారావు, పోతావరం సర్పంచ్ భాషా మేస్త్రి, కరిముల్లా , కరీం, జిలాని, బాజీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## నుతనవదువరులను ఆశీర్వదించిన నాయకులు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్:

నరసరావుపేట వాస్తవ్యులు మిట్టపల్లి కోటేశ్వరరావు మనుమడి నిశ్చితార్థం గట్టా హేమ కుమార్తెతో చిలకలూరిపేట పట్టణములోని నన్నపనేని కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులు తేజ్ వెంకట భరత్- భవ్య లను ఆశీర్వదించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ,నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు వారివెంట సయ్యద్ హిదాయితుల్లా, జల్లెడ గణేష్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యనారాయణ మృతి

మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవి సత్యనారాయణ సోమవారం గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పలువురు ఆయన భౌతిక నివాళులర్పించారు.

# పేద ప్రజలకు భరోసాగా సిఎం రిలీఫ్ ఫండ్

**-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు**

**-58 మంది లబ్ధిదారులకు 58లక్షల 93వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

చిలకలూరిపేట, మేజర్ న్యూస్

పేద ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసాని స్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌గారు పేర్కొన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని బ్యాంకుకాలనీ నందు ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల కార్యాలయంలో సోమవారం చిలకలూరిపేట నియోజకవర్గానికి చెందిన 58మంది లబ్ధిదారులకు మొత్తం 58లక్షల 93వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాజేష్‌నాయుడుగారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్‌నాయుడుగారు మాట్లాడుతూ వ్యాదుల బారిన పడి, చికిత్సకు నోచుకోలేని నిరుపేదల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధితో అండగా నిలుస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మంది పేద మధ్య తరగతి ప్రజలు లబ్ధి పొందుతున్నారని సీఎం రిలీఫ్ ఫండ్ వారికి మరింత బాసటగా ఉంటుంద



న్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం మరింత ప్రగతి సాధిస్తుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారి నమ్మకమని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యశ్రీ పరిధిని 25 లక్షలకు పెంచారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్ ఛైర్మన్ లు కొలిశెట్టి శ్రీనివాసరావు, వలేటి వెంకటేశ్వరరావు, కొమరవల్లిపాడు సొసైటీ ఛైర్మన్ కొండవీటి ఆంజనేయులు, గణపవరం సొసైటీ ఛైర్మన్ మంగు ఏడుకొండలు, వైయస్సార్‌సీపీ పట్టణ క్లస్టర్-1 అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, నాయకులు చల్లా యఘ్నేశ్వరరెడ్డి, తాళ్ల అంజిరెడ్డి, పంగులూరి వెంగళరాయుడు, కొప్పురావూరి పటేల్, ఆదంవలి, కాట్రగడ్డ రామకృష్ణ, కాట్రు రమేష్, కోటా నాయక్, మద్దూరి భాస్కరరెడ్డి, గుత్తి సింగయ్య, నాగూరు, శివమణి, బాలకోటినాయక్, కిలారు రవీంద్ర, కొమిరిశెట్టి శ్రీనివాసరావు, గాయాల సుధీర్, ముజఫా, దుమాల జోజిబాబు, ఇర్రి రాఘవ, రావికింది సాంబశివ రావు, మోషే, కరిముల్లా, సాపా సైదావలి, షేక్ ఉస్మాన్, పోతవరంమౌలాలి, సైదా తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంస పాలన చేస్తున్న జగన్

-ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు సిద్ధంగా ఉన్నారు
-జగన్ రాజకీయం అయిపోయింది సిద్ధం సభలు పెట్టి అశుద్ధం మాట్లాడుతున్నారు
-మాజీ ఎమ్మెల్యే యరపతినేని

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా**

ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విధ్వంసపాలన చేస్తున్నారని గురజాల మాజీ ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు ఆరోపించారు. సోమవారం ప్రకటన విడుదల చేసిన ఆయన సీఎం జగన్ పై నిప్పులు చెరిగారు. రాప్తాడు లో జరిగిన సిద్ధం సభలో చంద్రబాబు పై విషం చిన్నారన్నారు. ఎవరి విధ్వంసపాలనో ప్రజలకు తెలుసు అన్నారు. తన పాలన స్వర్ణయుగంగా చెప్పుకుంటున్న జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పాలనకు, నీ పాలనకు బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను రెక్కలు విరిచెయ్యడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారన్నారు.ఎవరిది అభివృద్ధి పాలనో.. ఎవరిది విధ్వంస పాలనో ప్రజలకు తెలుసు.. బూటకపు ప్రసంగాలు కాదు... దమ్ముంటే వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలి? ఎవరి పాలన స్వర్ణయుగమో... ఎవరి పాలన రాతి యుగమో తేల్చేద్దాం అన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేదుకు వైసీపీ నాయకులకు దమ్ముందా అని ప్రశ్నించారు. జగన్ సిద్ధం అని సభలు పెట్టి... అశుద్ధం మాటలు చెపుతున్నాడు జగన్మోహన్ రెడ్డి. 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క చాన్సే జగన్ కు రాజకీయంగా చివరి చాన్స్ అన్నారు.ఓటమి భయంతో బదిలీలు అంటూ 77 మందిని జగన్మోహన్ రెడ్డి మడతపెట్టాడు. మిగిలిన వాళ్లను 50 రోజుల్లో ఇక జనం మడత పెడతారన్నారు. రూ.10 రూపాయలు ఇచ్చి రూ.100 రూపాయలు దోచిన జగన్మోహన్ రెడ్డి సంక్షేమం గురించి చెప్పడమా? రాష్ట్రంలో ఏ మూల చూసినా అభివృద్ధి లేదు. ఏ ఊరుకెళ్లినా వైసీపీ పాలనలోని 5 ఏళ్ల విధ్వంసం కనిపిస్తోందన్నారు.వందల కోట్లు ఖర్చు చేస్తూ.... అధికార దుర్వినియోగంతో సిద్ధం అని సభలు పెడుతున్నారన్నారు.జగన్ నోటి నుంచి వచ్చేవి అన్నీ అసత్యాలు, బూటకపు ప్రసంగాలు, తప్పుడు ప్రచారాలు అని ఆరోపించారు. సహజ వనరుల దోపిడీతో, స్కాం కోసమే స్కీం పెట్టాడన్నారు . దేశంలో అత్యంత ధనిక ముఖ్యమంత్రిగా మారిన జగన్మోహన్ రెడ్డికి పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదన్నారు.అన్ని వర్గాలను మోసం చేసి జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారన్నారు. సామాజిక న్యాయం అనే పదం పలికే అర్హతే జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. రాయలసీమలోని 52 నియోజకవర్గాల్లో ప్రయాణికులను ఇబ్బంది పెట్టి ఆర్.టి.సి, స్కూల్ బస్సుల్ని లాక్కొని జనాన్ని బలవంతంగా రాప్తాడు సభకు తరలించారన్నారు.సభ నిజంగా సక్సెస్ అయ్యి ఉంటే జగన్మోహన్ రెడ్డి రౌడీ గ్యాంగ్ వార్తలు కవర్ చేసే మీడియా సిబ్బందిపై ప్రస్టేషన్ తో దాడులు ఎందుకు చేశారన్నారు. వచ్చే ఎన్నికలు నిజమైన పెత్తందారు జగన్మోహన్ రెడ్డికి,



5కోట్ల ప్రజలకు మధ్య యుద్ధం అన్నారు. టీడీపీ తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్లించారన్నారు.

## చిరంజీవిని కలసిన జనసేన నాయకులు పులిహరి



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

సినీనటుడు మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ వచ్చిన సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులి హరి మెగాస్టార్ చిరంజీవిని హైదరాబాదులో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులి హరి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ రావడం పట్ల సంతోషంగా ఉందని, ఆయనను కలసి శుభాకాంక్షలు తెలియజేయడం తనకు మర్చిపోలేని రోజని తెలిపారు.

## ఇంటికి పంపేందుకు సంసిద్ధం: జీవి



వినుకొండ మేజర్‌న్యూస్:

రానున్న ఎన్నికలలో వైసిపిని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ను ఇంటికి పంపించేందుకు ప్రజల సంసిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు పట్టణంలోని తన నివాస గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేసిన తప్పులకు జగన్ జైలుపాలు అవ్వడం ఖాయమని తట్ట బుట్ట సద్దుకొని ఇంటికి పోవడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోపాటు అతని టీం లో ఉన్న ఎమ్మెల్యే లందరూ సిద్ధంగా ఎమ్మెల్యేలందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపిన ఆయన తెలుగుదేశాన్ని ఆశీర్వదించేందుకు రాష్ట్ర ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు.

చెల్లికి తల్లికి న్యాయం చేయలేకపోయినా జగన్ తన బాబాయ్ కూతురుతో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండి పరాజ్యేపాల్ కావడంతో పాటు అందుకు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలన్నారు పలనాడు ప్రాంతంలో ఎంపీ అభ్యర్థిగా అనిల్ యాదవ్ రావడం నియోజకవర్గం ప్రజలకు ఇష్టం లేదని తెలిపారు కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిలో టీటీడీ నుంచి కూడా సాయం అందుతోంది: ఎమ్మెల్యే నంబూరు

### 75 తాళ్లూరులో రూ.2కోట్లతో టీటీడీ కళ్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు నియోజకవర్గంలో ఆలయాలు, కళ్యాణమండపాలు వంటి అభివృద్ధి పనులకు తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి సాయం పెద్ద ఎత్తున అందుతోందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడు మండలం 75 తాళ్లూరులో రూ.2 కోట్లతో నిర్మిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు శ్రీ అయోధ్య రామిరెడ్డి గారితో కలిసి భూమపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి టీటీడి కృషి చేస్తోందన్నారు అమరావతి మండలం వైకుంతపురంలో ఆలయ అభివృద్ధికి టీటీడీ కొంత సాయం అందిస్తుందన్నారు. క్రోసూరులో కూడా త్వరలో రూ.2కోట్లతో టీటీడీ కళ్యాణ మండపం నిర్మిచబోతున్నామన్నారు. ఆలయాల అభివృద్ధి కోసం దాదాపు అన్ని గ్రామాల్లో ఆలయాలు అభివృద్ధికి శ్రీవాణి ట్రస్ట్ నిధులు అందుతున్నాయన్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి చేస్తున్నానన్నారు. ప్రతి గ్రామంలో సురక్షిత మంచినీరు కోసం జలజీవన్ మిషన్ ద్వారా సుమారు రూ.80 కోట్ల మేర నిధులు ఖర్చు చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించి రవాణా సదుపాయాలు పెంచామన్నారు. ఇంత అభివృద్ధి చేస్తున్నా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. వారికి కార్యకర్తలు సమాధానం చెప్పాల్సిన మయం వచ్చిందన్నారు. గత ఐదేళ్లలో జరిగిన అభివృద్ధికి, గతంలో టీడీపీ పాలనలో జరిగిన అభివృద్ధికి తేడాను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలన్నారు. కార్యకర్తలు, నాయకులు ఐదేళ్లలో జరిగిన మంచి, అందిన సంక్షేమం, చేసిన అభివృద్ధి గురించి వివరించాలని సూచించారు. రాజ్యసభ సభ్యులు అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సాయం ఎప్పుడూ ఉంటుందన్నారు.

## వాలంటీర్లకు వందనం కార్యక్రమం



మాచర్ల, మేజర్‌న్యూస్:

ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డుల ప్రధానం కార్యక్రమం మాచర్ల పట్టణంలోని ఎండిఓ కార్యాలయంలో సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి హాజరై మాచర్ల నియోజకవర్గం, మాచర్ల మండలం సంబంధించి వాలంటీర్ల ఉత్తమ సేవలకు గుర్తింపుగా సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు వాలంటీర్ వ్యవస్థ ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.

**పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండలం సంబంధించి 221మందికి 374.57 ఎకరాల భూమిని ఎస్సీ, ఎస్టీలకు డీకే పట్టాలను ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బూడిద మంగమ్మ, జడ్పిటిసి మల్లుస్వామి, మండల ఉపాధ్యక్షురాలు, సుజాత కోటిరెడ్డి, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, ఎంపీడీవో సరోజినీ, పార్టీ నాయకులు బూడిద శ్రీనివాసరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు

## బీడబ్ల్యుడి కాలనీలో పర్యటించిన బ్రహ్మారెడ్డి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:

మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి సోమవారం పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని పిడబ్ల్యుడి కాలనీలో పర్యటించి స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పీడబ్ల్యాడి కాలనీ లో బలహీన వర్గాలకు చెందాల్సిన ఇళ్ల స్థలాలను ఎమ్యెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తన అనుచరులకు కట్టబెట్టడం అన్యాయం అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సామాజిక న్యాయం అంటే ఇదేనా, పేదల భూములు పెత్తందారులకు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దీనికి సహకరించిన అధికారులను తమ ప్రభుత్వం వచ్చాక వదిలే ప్రసక్తే లేదని అన్నారు.